సర్టిఫికెట్ల జారీలో జాప్యం

- కార్పొరేషన్‌లో మూడు వేల బర్త్ అండ్ డెత్ అప్లికేషన్లు పెండింగ్
- చిన్న కరెక్షన్‌ల కోసం కూడా తిప్పలు
- 15 ఏళ్లలోపు కరెక్షన్ చేయవచ్చని జీవో
- సంవత్సరంలోపు అయితేనే చేస్తామంటున్న అధికారి
- అడిషనల్ కమిషనర్ సీరియస్



కార్పొరేషన్‌లోని బర్త్ అండ్ డెత్ సెక్షన్ కార్యాలయం

నిజామాబాద్ సిటీ : నగరంలో జనన, మరణ ధృవీకరణ పత్రాలతోపాటు పేర్లలో అక్షర దోషాల సవరణ కోసం ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు.ఈ సర్టిఫికెట్ల కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వారం నుంచి 12 రోజుల లోపు సర్టిఫికెట్లు పొందవచ్చు. ఈ సర్టిఫికెట్ల జారీకోసం నిజామాబాద్ మున్సిపల్ కార్యాలయం చుట్టూ జనం చెప్పులరిగేలా తిరుగుతున్నారు. గతంలో జనన సర్టిఫికెట్ పొందనివారు, సర్టిఫికెట్లు పోగొట్టుకున్నవారు కూడా దరఖాస్తుచేసుకుంటున్నారు. ఇటువంటి దరఖాస్తులు బల్దియాలో 2,883 వరకు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. వీటిని జారీచేయడంలో తీవ్ర జాప్యం నెలకొంది.

అయోమయంలో...

పేర్లలో మార్పులు–చేర్పుల కోసం పలువురు ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేసుకున్నారు. 15 సంవత్సరాల లోపు అయితే వీటిలో మార్పులు చేయవచ్చనే నిబంధన ఉంది. గతంలోనూ ఈ నిబంధన ప్రకారం సవరణలు చేశారు. అయితే ఇటీవల ఈ సెక్షన్‌కు అధికారిగా రాజేశ్వరిని నియమించారు. ఆమె మాత్రం ఒక సంవత్సరం లోపు అయితేనే సవరణ చేస్తానని, ఒక సంవత్సరం కంటే ఎక్కువ రోజుల వ్యవధి ఉంటే సవరణ చేయడం సాధ్యం కాదని దరఖాస్తులు పక్కనపెట్టేస్తున్నారు. దాంతో దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటున్నాయి.

ప్రజావాణిలో ఫిర్యాదులు..

జనన, మరణ ధృవీకరణ పత్రాల కోసం చాలా ఆలస్యం చేస్తున్నారంటూ పలువురు ఇటీవల జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదుచేశారు. అయినా వాటిని పరిష్కరించడం లేదు. గత 18 సంవత్సరాలుగా సెక్షన్ అధిపతిగా పనిచేసిన దేవీదాస్ ఇటీవలే పదోన్నతిపై ఆదిలాబాద్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వరికి ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ సెక్షన్‌లో దాదాపు 8 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. నలుగురు సీనియర్ కంప్యూటర్ ఆపరేటర్లు కూడా పనిచేస్తున్నారు. అయినా ఫైళ్లు ముందుక కదలడం లేదు. వీటిని క్లియర్‌చేసేందుకు సీనియర్ ఆపరేటర్ నరేష్‌ను ప్రత్యేకంగా నియమించారు. ఫైళ్లను వెంటనే క్లియర్‌చేయాలని ఆదేశించారు.

కార్యాలయం ముందు ఆందోళన..

మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు బర్త్ అండ్ డెత్ కార్యాలయం తెరవలేదు. సమయం ప్రకారం ఉదయం 10 గంటలకు కార్యాలయం తెరవాలి. కానీ మధ్యాహ్నం 12 గంటల వరకు కార్యాలయం తెరవకపోవడంతో సర్టిఫికెట్ల కోసం వచ్చిన వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ దిలీప్‌కుమార్‌కు ఫోన్‌లో ఫిర్యాదుచేశారు.

అడిషనల్ కమిషనర్ ఆరా..

బర్త్ అండ్ డెత్ సెక్షన్‌లో ఫైళ్ల పెండింగ్‌పై అడిషనల్ కమిషనర్ రవీంద్రసాగర్ ఆరాతీశారు. ప్రజావాణిలో సైతం పలువురు ఫిర్యాదులు చేశారు. దాంతో అడిషనల్ కమిషనర్ దృష్టిసారించారు. మంగళవారం సెక్షన్‌సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. 3 వేల వరకు ఫైళ్లు పెండింగ్‌లో ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పది రోజుల్లో మొత్తం దరఖాస్తులు క్లియర్‌చేయాలని ఆదేశించారు.

ఇటీవలే నేను బాధ్యతలు తీసుకున్నా

నన్ను ఈ విభాగానికి ఇటీవలే కమిషనర్‌బదిలీ చేశారు. గతంలో దేవీదాస్ 18 సంవత్సరాలు పనిచేశారు. ఆయన హయాంలోనే ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. నేను వచ్చిన తర్వాత ఫైళ్లు పెండింగ్‌లో ఉంచడం లేదు. అన్ని ధృవీకరణ పత్రాలు ఉంటే సర్టిఫికెట్లు జారీచేస్తున్నా.

– రాజేశ్వరి, సెక్షన్ అధిపతి

ప్రత్యేక దృష్టి సారించాం

జనన, మరణ ధృవీకరణ పత్రాల జారీలో తీవ్ర జాప్యం జరుగుతున్నట్లు నా దృష్టికి వచ్చింది. ఇటీవల ప్రజావాణిలో సైతం ఫిర్యాదులు వచ్చాయి. పెండింగ్ ఫైళ్లపై ఆరా తీశాను. బర్త్ అండ్ డెత్ సిబ్బందితో రివ్యూ చేశా. సరియైన ధృవీకరణ పత్రాలు ఉంటే సర్టిఫికెట్లు జారీచేయాలని ఆదేశించాను. – రవీంద్ర సాగర్, అడిషనల్ కమిషనర్

క్లుప్తంగా

కేంద్ర రక్షణశాఖ మంత్రికి స్వాగతం



సుభాష్‌నగర్: బీజేపీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లో బుధవారం నిర్వహించనున్న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు విచ్చేసిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతిరెడ్డి బేగంపేట్ విమానాశ్రయంలో మంగళవారం ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా రాజ్‌నాథ్‌సింగ్‌కు ఆమె శాలువా అందించగా, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు స్రవంతిరెడ్డిని పరిచయం చేశారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి

మోపాల్: మండలంలోని 21 గ్రామపంచాయతీల్లో పని చేస్తున్న కారోబార్లు, పారిశుద్ధ్య కార్మికులకు రెండు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కారోబార్లు, కార్మికులు డిమాండ్‌చేశారు. ఈమేరకు మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు, కలెక్టరేట్ ఏఓ ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దసరా పండగ సమీపిస్తున్న నేపథ్యంలో వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని విన్నవించారు. కారోబార్లు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

పొంగులేటిని కలిసిన వీఆర్‌ఏలు

నిజామాబాద్‌నాగారం : రాష్ట్రంలోని ఇతర శాఖల్లో విధులు నిర్వహిస్తున్న పూర్వ వీఆర్‌ఏలను రెవెన్యూశాఖలోకి తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూశాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యలయంలో కలిసి మంగళవారం విన్నవించారు. ఇందులో జిల్లా నుంచి గైని దయాసాగర్, నీరడి గంగాధర్, కోమటి లింగం, సాదు అనిల్, ఆర్మూర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ల పంపిణీ

ఖలీల్‌వాడి: వాహనదారులు హెల్మెట్‌లు తప్పనిసరిగా ధరించాలని సీపీ సాయి చైతన్య తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీపీ కార్యాలయంలో వెల్‌నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో 100 మంది పోలీసులకు సీపీ హెల్మెట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి తమ వాహనాలను నడపాలన్నారు. కార్యక్రమంలో వెల్‌నెస్ హాస్పిటల్ యాజమాన్యం తాళ్ల సుమన్ గౌడ్, బొడు అశోక్‌లు, వెల్‌నెస్ హాస్పటల్స్ యజమానులతో పాటు ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, సీఐ ప్రసాద్, ఆర్ఎస్సై వినోద్, ఎస్సై వంశికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల

నిజామాబాద్ సిటీ : పరిశుభ్రత, పచ్చదనం పెంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ అన్నారు. మంగళవారం బల్దియా కార్యాలయంలో స్వచ్ఛతాహి సేవా పోస్టర్‌ను విడుదలచేశారు. ఈ కార్యక్రమం బుధవారం నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అడిషనల్ కమిషనర్ రవీంద్ర సాగర్, డిప్యూటీ కమిషనర్ రవిబాబు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎన్ రేఖ

మోపాల్: మోపాల్ తహసీల్దార్‌గా నెనావత్ రేఖ మంగళవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. రేఖ గతంలో దోమకొండ డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వర్తించి ఇటీవల పదోన్నతి పొందారు. పదోన్నతి పొందడంతో ఆమెను మోపాల్ మండలానికి బదిలీ చేశారు. ఇక్కడ తహసీల్దార్‌గా రామేశ్వర్ సెలవులో వెళ్లడంతో డిప్యూటీ తహసీల్దార్ సరితకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. బాధ్యతలు స్వీకరించిన రేఖను కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, జీపీవోలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	1,14,200	వెండి(కిలో)	1,36,000
22 క్యారెట్స్	1,05,450	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	30	60
బెండకాయ	30	60	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	40	80	దోసకాయ	20	40
దొండకాయ	40	80	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	50	100	గోబిగడ్డ	10	20
కాకరకాయ	40	80	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	30	60
పాలకూర	70	140	కరివేపాకు	40	80
మెంతికూర	70	140	చామగడ్డ	30	60
కొత్తిమీర	30	60	చిక్కుడుకాయ	50	100
పుదీనా	40	80	గోరుచిక్కుడు	40	80
క్యాప్సికం	40	80			

–సుభాష్‌నగర్

పోషణతో పాటు చదువు నేర్పాలి



జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సీడీపీవో జ్యోతి



మాట్లాడుతున్న రసూల్‌బీ, పక్కన సీడీపీవో సౌందర్య, సూపర్‌వైజర్లు

- సీడీపీవో జ్యోతి
- అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ప్రారంభం

డిచ్‌పల్లి: పుట్టిన ప్రతి బిడ్డకు సరైన పోషణ అవసరమని, పోషణతో పాటు సామాజికంగా ఎదగడానికి ప్రీ స్కూల్ కార్యక్రమాల ద్వారా చదువు నేర్పాలని డిచ్‌పల్లి ప్రాజెక్టు అధికారి (సీడీపీవో) జ్యోతి సూచించారు. ఐసీడీఎస్ డిచ్‌పల్లి ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లకు మంగళవారం డిచ్‌పల్లి మండల కేంద్రంలోని మానవతసదన్, నడిపల్లి రైతువేదిక, ధర్మారం(బి) రైతువేదిక లలో 'పోషణ్ భీ- పడాయి భీ' అనే అంశంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో జ్యోతి మాట్లాడుతూ.. బిడ్డ అన్ని రకాలుగా ఎదగడానికి అవకాశాలు కల్పిస్తూ 3–6 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ మంచి పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లకు వివిధ అంశాలపై శిక్షణ నిచ్చారు. పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ జి.రంజిత్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

గంగాస్థాన్‌లో ...

నిజామాబాద్‌నాగారం:నగరంలోని గంగాస్థాన్‌లో గల రామకృష్ణ మఠంలో నిజామాబాద్ అర్బన్ సీడీపీవో సౌందర్య ఆధ్వర్యంలో పోషణ మాసంపై అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమాధికారి రసూల్‌బీ హాజరై మాట్లాడారు.

పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించాలి



డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) లో పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న డీపీవో శ్రీనివాస్‌రావు

డిచ్‌పల్లి: వర్షాలతో దోమలు వ్యాప్తి చెంది సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలున్నాయని, అన్ని గ్రామాలలో పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) డి.శ్రీనివాస్‌రావు ఆదేశించారు. మంగళవారం డిచ్‌పల్లి ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి మండలంలోని ధర్మారం(బి) గ్రామాన్ని డీపీవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను, కంపోస్ట్ షెడ్‌ను పరిశీలించారు. డ్రెయినేజీలతో పాటు గ్రామంలో ఎక్కడా కూడా మురుగునీరు, వర్షం నీళ్లు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. కాలనీల్లో తరచూ దోమల మందు స్ప్రే చేయాలనీ, ఫాగింగ్ చేపట్టాలని ఆదేశించారు. కంపోస్ట్ షెడ్‌లను ఉపయోగించుకుని పంచాయతీకి ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలోని ట్రేడ్ లైసెన్స్‌ల వివరాలు, ఇంటి పన్ను వసూళ్ల, బకాయిల రికార్డులను తనిఖీ చేశారు. జీపీ కార్యదర్శి బాలకృష్ణ, సిబ్బంది ఉన్నారు.

కాంగ్రెస్ పేదల ప్రభుత్వం



ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన శేఖర్ గౌడ్

మోపాల్: కాంగ్రెస్ పేదలు, అన్నదాతల ప్రభుత్వమని పీసీసీ డెలిగేట్, నిర్మల్ జిల్లా ఇన్‌చార్జి బాడ్సి శేఖర్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చిన్నాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి ఆయన భూమిపూజ చేశారు. ఈసందర్భంగా శేఖర్ గౌడ్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సహకారంతో చిన్నాపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుపుతామన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మహిళా సమాఖ్య ద్వారా మంజూరైన రూ.లక్ష చొప్పున రుణం, అలాగే బ్యాంకు నుంచి మంజూరైన రూ.4లక్షల రుణాన్ని శేఖర్‌గౌడ్ అందజేశారు. బాడ్సి సొసైటీ చైర్మన్ నిమ్మల మోహన్‌రెడ్డి, డీసీసీ జనరల్ సెక్రటరీ పోశెట్టి, ఏపీఎం సరోజిని, నాయకులు సాయిరెడ్డి, మధుసూదన్, గంగారాం, నర్సయ్య, లింగం, మంగ్యా, గ్రామ అధ్యక్షురాలు మంజుల, వీఓ ఏ పద్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

రూరల్ ఎమ్మెల్యేకు టీఎన్జీవోస్ వినతి



సమస్యలను విన్నవిస్తున్న నాయకులు

నిజామాబాద్‌నాగారం: తెలంగాణా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలన్నింటిని తిరిగి శాశ్వత సభ్యత్వం కల్పిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది.ఈనేపథ్యంలో జిల్లా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్, కార్యదర్శి నేతికుంట ఆధ్వర్యంలో కలెక్టర్ వినయకృష్ణారెడ్డికి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులు తదితరులున్నారు. నిజామాబాద్‌రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డికి టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలు పరిష్కారించాలని మంగళవారం క్యాంపు కార్యలయంలో కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్‌కుమార్ మాట్లాడుతూ, వివిధ శాఖల ఉద్యోగులు, అంగన్వాడి ఉద్యోగుల సమస్యలపై చర్చించగా... సానుకూలంగా స్పందించిన్నట్లు తెలిపారు.

ఆలయాల హుండీ లెక్కింపు



నిజామాబాద్ రూరల్: నగరంలోని కంఠేశ్వర్ వద్ద గల శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయం హుండీని మంగళవారం లెక్కించారు. మొత్తం ఆదాయం రూ. 3,35,909 వచ్చిందని దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయరామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీరాం రవీందర్,ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సిరిగిరి తిరుపతి, కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, సిబ్బంది అలాగే విష్ణు పారాయణ భక్తులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో..

మాధవనగర్‌లో గల శ్రీసాయిబాబాదేవస్థానంలో ఇన్‌స్పెక్టర్ కమల సమక్షంలో మంగళవారం మూడు నెలల హుండీని లెక్కించారు. రూ.2,96,649 ఆదాయం వచ్చిందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఈవో శ్రీరామ్ రవీందర్. పూజారి హరికృష్ణ శర్మ, రామకృష్ణ శర్మ, లలిత సంతోష్ కుమార్, సోమయ్య, భక్తులు పాల్గొన్నారు.

ఇంజనీర్లకు సన్మానం



నిజామాబాద్ నాగారం: నగరంలోని వంశీ ఇంటర్నేషనల్ హోటల్‌లో ఇంజినీర్ల దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఇంజినీర్లను సన్మానించారు. ఇంజినీర్లు ఆకుల నరేష్, అల్లాడి నాగరాజు, రాం ప్రసాద్, సత్యనారాయణలను క్లబ్ చైర్మన్ పాకాల నరసింహారావు సన్మానించారు. క్లబ్ సెక్రెటరీ గంజి రమేష్, కాకతీయ రీజియన్ ట్రైనర్ రంజిత్ సింగ్, క్లబ్ సభ్యులు గిరీష్ కుమార్, గౌరీ శంకర్, వీరబ్రహ్మం, దండు గోవర్ధన్, సూర్య ప్రకాష్, రాజశేఖర్, వాసు, రాంప్రసాద్ తదితరులున్నారు.

అభివృద్ధిని విస్మరిస్తున్న ప్రభుత్వం



మోపాల్: రాష్ట్రంలోని తండాల అభివృద్ధిని ప్రభుత్వం విస్మరిస్తుందని, సమస్యలతో తండావాసులు కొట్టుమిట్టాడుతున్నారని సీపీఐ నాయకులు బానోత్ నవీన్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మంచిప్ప శివారులోగల హనుమాన్ తండాలో సమస్యలపై సీపీఐ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. తండాలో సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. నాయకులు, గ్రామస్తు లు కృష్ణ, జెనియా నాయక్, బబ్లూ నాయక్, పరుశ రాం, బులిబాయి, పులి బాయి, నితిన్ పాల్గొన్నారు.

ఆశ వలంటీర్ల సమస్యలకు పరిష్కారం



నిజామాబాద్ సిటీ: ఆశ వలంటీర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వైద్యాధికారులు పరిష్కరించారని, సీఐటీయూ చేసిన పోరాటాలు ఫలించాయని జిల్లా కార్యదర్శి నూర్జహాన్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో డాక్టర్ రాజశ్రీకి ఆశ వలంటర్లుకలిసి తమ సమస్యలు వివరించారు. సీఐటీయూ నాయకులు శంకర్ గౌడ్, నూర్జహాన్, ఆశావాలంటీర్లు శోభ, నర్సుబాయ్, సుకన్య, స్వప్న, కవిత, పద్మ, లలిత, సుమలత, హనీఫా, లావణ్య, సునీతలు పాల్గొన్నారు.

ట్రస్మా కార్యవర్గం ఏర్పాటు

వేల్పూర్ : మండల కేంద్రంలోని బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాలలో మంగళవారం ట్రస్మా ఆర్మూర్ డివిజన్ కార్యవర్గం సమావేశంను నిర్వహించి నూతన కమిటీని ఎంపిక చేశారు. నిజామాబాద్ జిల్లా కన్వీనర్ రాజు గుజరాతి ఆధ్వర్యంలో ట్రస్మా డివిజన్ అధ్యక్షుడిగా జక్రాన్‌పల్లి సరస్వతి శిశుమందిర్ కరస్పాండెంట్ బొద్దుల చక్రపాణి, ప్రధాన కార్యదర్శిగా పడగల్ భాను పాఠశాల కరస్పాండెంట్ మంద ప్రభాకర్, కోశాధికారిగా భీమ్‌గల్‌కు చెందిన పీరి గంగాధర్‌ను ఎంపిక చేశారు. ట్రస్మా ఉపాధ్యక్షుడు పుప్పుల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన వీడీసీ సభ్యులు

సిరికొండ: మండలంలోని నర్సింగ్‌పల్లి గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే భూపతిరెడ్డిని మర్యాద పూర్వకంగా మంగళవారం కలిశారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో కలిసి గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. డీసీసీ కార్యదర్శి ఎర్రన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు నరేష్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

కల్వర్టు వద్ద మరమ్మతులు

సిరికొండ: మండలంలోని కొండాపూర్ నుంచి కామారెడ్డి వెళ్లే మార్గంలో అటవీ ప్రాంతంలో కల్వర్టుల వద్ద కోతకు గురైన రోడ్డుకు కొండాపూర్ వీడీసీ ఆధ్వర్యంలో మరమ్మతులు చేపట్టారు. మంగళవారం కల్వర్టుల వద్ద గుంతల్లో మొరం పోయించి చదును చేయించారు. వీడీసీ చైర్మన్ రమేష్, వైస్ చైర్మన్ నర్సయ్య, సుభాష్, కళ్యాణ్‌గౌడ్, రాజేశ్వర్‌గౌడ్, శ్రీనివాస్,వినోద్ తదితరులున్నారు.

వీహెచ్‌పీ ఆధ్వర్యంలో వాటర్‌ప్లాంట్ ప్రారంభం



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఆర్ఆర్ఎస్ విభాగ్ ప్రచారక్ నర్రా వెంకట శివకుమార్

నిజామాబాద్ రూరల్ :నగరంలోని ఆదర్శ నగర్ దుబ్బలో విశ్వహిందూ పరిషత్ ఇందూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను మంగళవారం ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ నర్రా వెంకట శివకుమార్ ప్రారంభించారు.కార్యక్రమంలో విశ్వహిందూపరిషత్ విభాగ్ కార్యదర్శి తమ్మల కృష్ణజీ, జిల్లా అధ్యక్షులు దినేష్ ఠాకూర్ జీ, జిల్లా కార్యదర్శి గాజులదయానంద్ జీ, జిల్లా ఉపాధ్యక్షులు రెబ్బ ఆనంద్ జీ, కోశాధికారి నాంపల్లి శేఖర్ జీ, జిల్లా సహా కార్యదర్శి ధాత్రిక రమేష్ జీ, నగర కార్యదర్శి బసల్లో నీకేష్ జీ,సుధీర్ జీ,వాటర్ ప్లాంట్ యాజమాని నాగభూషణం కార్యకర్తలు ఉన్నారు.

ముమ్మాటికీ విద్రోహదినమే

సిరికొండ: సెప్టెంబర్ 17 తెలంగాణకు ముమ్మాటికీ విద్రోహ దినమే అని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు దాసు అన్నారు. మండలంలోని గడ్కోల్ గ్రామంలో పార్టీ సమావేశం మంగళవారం నిర్వహించారు. దాసు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో భీంగల్ సబ్ డివిజన్ కార్యదర్శి బాలయ్య, కారల్‌మార్క్స్, నిమ్మల భూమేష్, గులాం హుస్సేన్,ఎల్లయ్య, సంజీవ్, కృష్ణ, నర్సయ్య, నడ్పి సాయన్న తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జేసీఐ వారోత్సవాలు



యోగా మాస్టర్ ఐశ్వర్య, ట్రైనర్ శ్రీహరిలను సన్మానిస్తున్న జేసీఐ సభ్యులు

నిజామాబాద్ నాగారం : జేసీఐ ఇందూర్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించిన వారోత్సవ కార్యక్రమాలు మంగళవారంతో ముగిశాయి. వారోత్సవాల ముఖ్య అతిథిగా జిల్లా బీసీ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు, మాడవేటి వినోద్ మాట్లాడారు. జేసీఐ వారోత్సవాలకు సహకరించిన యోగా మాస్టర్ డాక్టర్ ఐశ్వర్య ని, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనర్ శ్రీహరి తిరునగరి ని సన్మానించారు. విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగడానికి వీరిశిక్షణలు దోహదపడతాయని జేసీఐ ఇందూరు అధ్యక్షురాలు గౌతమి పెండోటి అన్నారు. నృత్యాలు, హాస్య స్కిట్లు, వెంట్రిలాక్విజం, మిమిక్రీ కళాకారుడు శంకర్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విశిష్ట అతిథి జిల్లా బీసీ ఉపాధ్యాయుల సంఘం ముఖ్య కార్యదర్శి రాఘవపురం గోపాల కృష్ణ మాట్లాడుతూ జేసీఐ చేస్తున్న సేవలను కొనియాడారు. వారోత్సవాల చైర్మన్ రమేష్ కర్కా, కార్యదర్శి జైపాల్, పూర్వ అధ్యక్షులు వడ్డీ శ్రీనివాస్, కోటగిరి చంద్రశేఖర్, పూర్ణ చందర్, పెండోటి చంద్రశేఖర్, యాదేశ్ గౌడ్, మనోజ్ కుమార్, సభ్యులు వినోద్,తేజస్వి, యశ్వంత్, హనుమండ్లు, తదితరులు పాల్గొన్నారు.

భూమిని రిజిస్ట్రేషన్ చేయవద్దు



సిరికొండ: గత యాభై ఏళ్లుగా గ్రామ అవసరాలకు వినియోగిస్తున్న భూమిని ఎవరికీ రిజిస్ట్రేషన్ చేయవద్దని చిన్నవాల్గోట్ గ్రామస్తులు డిమాండ్ చేశారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు తహసీల్దార్ కార్యాలయానికి మంగళవారం తరలివచ్చారు. తహసీల్దార్ రవీందర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. గ్రామ శివారులోని సర్వే నెంబర్ 524/ఆ/2లో గల 4 ఎకరాల 10 గుంటల భూమిని యాభై ఏళ్ల క్రితం దత్తారావు గ్రామ అవసరాల కొరకు గ్రామానికి దానం చేశారని తెలిపారు. భూమిని గ్రామ అవసరాలకు వినియోగించాలని, ఎవరి పేరు మీదకు మార్పిడి చేయవద్దని గ్రామస్తులు తహసీల్దార్‌కు విన్నవించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



నిజామాబాద్‌నాగారం: జిల్లా కేంద్రంలోని డీఎస్ఏ స్విమ్మింగ్ పూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్కేటింగ్ రింక్‌లో జిల్లా స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలు మంగళవారం నిర్వహించారు. 4–18 ఏళ్ల గల క్రీడాకారులు ప్రత్యేక విభాగాల వారీగా నిర్వహించిన పోటీల్లో 200 మంది పాల్గొన్నారు. ప్రతిభ కనబర్చిన 30 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి పవన్ కుమార్, జిల్లా స్కేటింగ్ సంఘ అధ్యక్షులు మీసాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కే. రామచందర్, రాజేందర్ క్రీడాకారులను అభినందించారు. స్కేటింగ్ కోచ్‌లు కే. గణేష్, కె. సాయి కుమార్, కె. శంకర్, ఏ. జయరాం, వంశీ సక్రియ పాల్గొన్నారు.

సంక్షిప్తం

బీఆర్‌ఎస్ నాయకుడిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

డిచ్‌పల్లి: మండలంలోని మిట్టపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ పై గ్రామస్తులు జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక విలేకరులకు ఫిర్యాదు లేఖను అందజేశారు. మాజీ సర్పంచ్ తేలు గణేష్ ఐదేళ్ల పదవీ కాలంలో పలు అక్రమాలకు పాల్పడ్డారని, పంచాయతీ నిధులను సొంతానికి వాడుకున్నట్లు ఫిర్యాదు చేశారు. అలాగే గ్రామశివారులోని కొయ్యగుట్ట ప్రాంతంలో సుమారు 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని ఆరోపించారు. ఈ ఆరోపణలపై తగిన విచారణ జరిపించి చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ నాయకుడు ఒడ్డెం నర్సయ్య తో పాటు మరో ముగ్గురు వ్యక్తులు మిట్టపల్లి శివారులోని సర్వేనెంబర్ 187 లో బ్రహ్మణకుంట శిఖం భూమిని కబ్జా చేశారని గ్రామస్తులు ఆరోపించారు. ఈ విషయమై తగిన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.

నైపుణ్యత కోర్సులు ఎంతో అవసరం

నిజామాబాద్ నాగారం : విద్యార్థులకు డిగ్రీతో పాటు నైపుణ్యాభివృద్ధి కోర్సులు ఎంతగానో ఉపయోగపడుతాయని గిరిరాజ్ కాలేజీ ప్రిన్సిపల్ రామ్మోహన్‌రావు పేర్కొన్నారు. మంగళవారం గిరిరాజ్ ప్రభుత్వకళాశాల కామర్స్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో టాలీ సర్టిఫికెట్స్ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

ధర్పల్లి : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్ జ్యోతి తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓజోన్ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఓజోన్‌పై విద్యార్థులు రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. రసాయన శాస్త్ర అధ్యాపకురాలు శారద డా. శ్రీరాం, డా. శ్రీనివాస్‌రెడ్డి, డా. ప్రభాకర్, డా. రవిరాజు, డా. కుమారస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

డీఈవో వెబ్‌సైట్‌లో ఇన్‌స్ట్రక్టర్, ఆయాల తాత్కాలిక జాబితా

నిజామాబాద్‌నాగారం : జిల్లాలోని ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఇన్‌స్ట్రక్టర్, ఆయాల తాత్కాలిక జాబితా జిల్లా విద్యాశాఖాధికారి వెబ్‌సైట్‌లో పొందుపర్చిన్నట్లు డీఈవో అశోక్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. అభ్యంతరాలు ఉంటే బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట వరకు జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయం రూమ్ నంబర్ 117లో సూపరింటెండెంట్‌కు రాతపూర్వకంగా అప్పీలు చేసుకోవాలన్నారు.

సభ్యత్వ నమోదు

నిజామాబాద్‌నాగారం: జిల్లా ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సభ్యత్వ నమోదు నిర్వహించారు. వినాయక నగర్‌లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఖిల్లా, దుబ్బ ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో ఉపాధ్యాయుల సభ్యత్వం చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు వైవిజయకుమార్ మాట్లాడారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

డిచ్‌పల్లి:డిచ్‌పల్లి ఖిల్లా సొసైటీ సభ్యుడు అరిగెల గంగాధర్ ఇ టీవల వరికోత యంత్రం ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందాడు. సొసైటీ తరఫున మృతుడికి రూ.2లక్షల ప్రమాద బీమా మంజూరైంది. ఈ మేరకు సొసైటీ చైర్మన్ రాంచందర్‌గౌడ్ ఆధ్వర్యంలో మృతుడు గంగాధర్ భార్య బాలమణికి రూ.2లక్షల చెక్కును అందజేశారు.